# భారత్ మరియు పసిఫిక్ ద్వీప దేశాల మధ్య సహకారం పెంచటానికి భారత్-పసిఫిక్ ద్వీపాల స్థిరమైన అభివృద్ధి సమావేశం

మే 12, 2017

విదేశీ వ్యవహారాల మంత్రాలయం 25-26 మే 2017 లలో ఫిజి లోని సువా లో భారత్-పసిఫిక్ ద్వీపాల స్థిరమైన అభివృద్ధి సమావేశం జరపనున్నది. ఈ సమావేశం భారత్-పసిఫిక్ ద్వీపాల సహకార వేదిక (FIPIC) ప్రణాళిక క్రింద జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ది ఎనర్జి అండ్ రిసోర్సస్ ఇన్స్టిట్యూట్ (TERI) కీలక నాలెడ్జ్ భాగస్వామి.

ఈ సమావేశములో విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ (డా.) వి.కె. సింగ్ 14 పసిఫిక్ ద్వీప దేశాలనుండి వస్తున్న మంత్రులకు ఆతిధ్యమిస్తారు. పసిఫిక్ ద్వీప దేశాలనుండి ఇద్దరు అధ్యక్షులు మరియు ముగ్గురు ప్రధాన మంత్రులు తమ హాజరును ఖరారు చేసారు. ఆ ప్రాంతములోని వాణిజ్య నేతలు, విద్యావేత్తలు, పౌర సమాజ సభ్యులు మరియు యువత ఈ సమావేశములో పాల్గొనున్నారు.

బ్ల్యూ ఎకానమీ, వాతావరణ మార్పు కొరకు అనువర్తన-తగ్గింపు పద్ధతులు, ఉపద్రవాలు ఎదుర్కోవటానికి తయారీ, ఆరోగ్యం, అంతర్జాతీయ సౌర కూటమి మరియు నేషనల్లీ డిటర్మిండ్ కంట్రీబూషన్స్ (NDC) అమలు కై ఆచరణాత్మక పరిష్కారాల పై ఈ రెండు రోజుల సమావేశం దృష్టి పెడుతుంది. విజ్ఞానాన్ని పంచుకోవటానికి, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆరంభించటం మరియు పాల్గొంటున్న అన్నీ దేశాల ప్రయోజనం కొరకు సహకారాలకు ఈ సమావేశం వెసులుబాటు కల్పిస్తుందని ఊహిస్తున్నారు.

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రి (FICCI), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (CII), నేషనల్ డిసాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి (NDMA) మరియు పసిఫిక్ ఐలాండ్స్ డెవలప్మెంట్ ఫోరం (PIDF) ఈ సమావేశములో ఇతర కీలక భాగస్వాములు.

పసిఫిక్ ద్వీప దేశాలతో భారత్ వాతావరణ మార్పు అంశం తో సహా అనేక విషయాలలో బంధాలు కలిగివుంది.  పసిఫిక్ ద్వీప దేశాలతో భారత్ యొక్క బంధాన్ని బలపరచేందుకు నవంబర్ 2014 లో FIPIC స్థాపన జరిగింది.  దేశాధినేతల స్థాయిలో మొదటి FIPIC శిఖరాగ్ర సమావేశం సువా, ఫిజి, లో నవంబర్ 2014 లో జరగగా ఆగస్టు 2015 లో జైపుర, భారత్, లో FIPIC-II శిఖరాగ్ర సమావేశం జరిగింది.

న్యూ ఢిల్లీ
మే 12, 2017